రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION
The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 353 | హైదరాబాద్ | శుక్రవారం 6 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


# సొంతింటి కల నెరవేరాలి

## పేదలకు ఆత్మగౌరవం కల్పించిన ఘనత ఇందిరా గాంధీదే

- ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు
- నియోజకవర్గానికి 3,500 ఇండ్లు
- ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు ప్రత్యేక కోటా
- ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మాణం
- గతంలోని ఇందిరమ్మ ఇండ్ల రుణాలు మాఫీ
- కేసీఆర్ పెద్దరికాన్ని నిలుపుకోవాలి
- ప్రతిపక్ష నేతగా సలహాలు ఇవ్వాలి
- కేటీఆర్, హరీశ్‌రావు తీరు మార్చుకోవాలి : ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ సహా ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం



**ప్రతి శాసనసభ నియోజకవర్గానికీ 3,500 ఇండ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇస్తున్నామన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను సీఎం ఆవిష్కరించారు.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ప్రతి శాసనసభ నియోజకవర్గానికీ 3,500 ఇండ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇస్తున్నామన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇండ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు. ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలనీ, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇండ్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. దేశంలో గుడి లేని

- మిగతా 2వ పేజీలో



# పీఎస్ఎల్‌వీ సీ-59 సూపర్ సక్సెస్..

## సూర్యుడి సీక్రెట్స్ తెలిసినట్లే..

(ప్రజాతీర్పు ప్రతినిధి, శ్రీహరి కోట్)

పీఎస్ఎల్‌వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. వాస్తవానికి బుధవారం సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని గురువారానికి వాయిదా వేశారు. గురువారం సాయంత్రం 4:12

- మిగతా 2వ పేజీలో

# కౌశిక్‌రెడ్డి అరెస్టు.. హైడ్రామా!




- ఉదయమే కౌశిక్ నివాసానికి హరీశ్
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అనంతరం కౌశిక్ రెడ్డి, 20 మంది కార్యకర్తల అరెస్టు
- అరెస్టులు అక్రమం: కవిత
- హరీశ్ అరెస్టు నిరసనగా సిద్దిపేటలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం
- నేడు నెక్లస్ రోడ్డులో నిరసనలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గురువారం బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఆయన అరెస్టుకు ముందు, తర్వాత హైడ్రామా నెలకొంది. కౌశిక్ రెడ్డి అరెస్టును అడ్డుకొనేందుకు కొండాపూర్‌లోని ఆయన నివాసానికి వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలను వచ్చినవారిని వచ్చినట్లుగా పోలీసులు అరెస్టు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు గురవుతోందని.. ఇందుకు సీఎం రేవంత్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి కారణమని ఫిర్యాదు చేసేందుకు బుధవారం కౌశిక్‌రెడ్డి బంజారాహిల్స్ ఠాణాకు చేరుకున్నారు. అదే సమయంలో సీఐ రాఘవేంద్ర తన వాహనంలో బయటకు వెళుతున్నారు. గమనించిన కౌశిక్‌రెడ్డి తన కారుతో సీఐ వాహనాన్ని అడ్డుకున్నాడు. తన ఫిర్యాదు స్వీకరించాలని కోరారు. ముఖ్యమైన పనిమీద బయటకు వెళుతున్నానని స్టేషన్‌లో మిగతా సిబ్బందికి ఫిర్యాదు ఇవ్వాలని సీఐ సమాధానమిచ్చినా కౌశిక్‌రెడ్డి వినిపించుకోలేదు. ఆయనతో వాగ్వావాదానికి దిగారు. దీనిపై సీఐ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు బీఎన్ఎస 57,126(2), 127(2), 132,

- మిగతా 2వ పేజీలో

# దేవేంద్ర ఫడ్నవీస్ అనే నేను..




(ప్రజాతీర్పు ప్రతినిధి, ముంబై )

మహారాష్ట్రలో మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేశారు. డిప్యూటీ ముఖ్యమంత్రులుగా షిండే , అజిత్‌పవార్ ప్రమాణం చేశారు. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి ప్రమాణం చేశారు. ముంబై ఆజాద్ మైదాన్‌లో కలర్‌ఫుల్‌గా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ప్రధాని మోదీ , కేంద్రమంత్రులు అమిత్‌షా , రాజ్‌నాథ్

- మిగతా 2వ పేజీలో



# అవినీతి విచ్చలవిడిగా పెరిగింది..

## బాబు పాలనపై మాజీ సీఎం జగన్ విమర్శలు..!

(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)

రాష్ట్రంలో టీడీపీ హయాంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకున్నదని వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరుగారిపోయాయని, వైద్య రంగం పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వ్యవసాయ రంగం కుదేలు కావడంతో విచ్చలవిడిగా అవినీతి పెరిగి పోయిందని గురువారం వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని తన నివాసంలో శ్రీశైల జిల్లా పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ అయ్యారు.

- మిగతా 2వ పేజీలో



షిండే శకం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు : సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు

3



నేడు రైతుల చలో ఢిల్లీ
శంభు సరిహద్దు నుంచి పాదయాత్ర

3



సుప్రీంకోర్టు జడ్జిగా మన్మోహన్ ప్రమాణం



## కౌశిక్‌రెడ్డి అరెస్టు.. హైడ్రామా!

(మొదటి పేజీ తరువాయి)

224, 333, 451(3), 191(2) రెడ్ విత్ 190,3(5) కింద కేసులు నమోదు చేశారు. గురువారం ఉదయం పోలీసులు భారీ బందోబస్తుతో కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన్ను, మరో 20 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలను బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు... విషయం తెలియడంతో కౌశిక్‌రెడ్డి ఇంటికి హరీశ్ రావు వెళ్లారు. మీ దగ్గర ఎఫ్ఐఆర్ ఉందా? నోటీసులు ఇచ్చారా? అని పోలీసులను హరీశ్ ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ ఉన్నందున నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని పోలీసులు చెప్పారు. ఎఫ్ఐఆర్ చూపించాలని అడగగా.. ప్రస్తుతం తమ దగ్గర లేదని చెప్పిన పోలీసులు అక్కడి నుంచి హరీశ్‌ను అదుపులోకి తీసుకొని గచ్చిబౌలి పోలీసస్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో కౌశిక్ ఇంటివద్ద హరీశ్ అభిమానులు ఆందోళన చేయడంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. ఇక కౌశిక్‌రెడ్డి నివాసం వద్దకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, బీఆర్‌ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి రాగా వారినీ పోలీసులు అదుపులోకి తీసుకొని రాయదుర్గం పోలీసస్టేషన్‌కు తరలించారు. హరీశ్ అరెస్టు విషయం తెలియడంతో పార్టీ శ్రేణులు అక్కడికి తరలివచ్చాయి. వెంటనే ఆయన్ను విడుదల చేయాలని స్టేషన్ ముందు బైఠాయించారు. కాగా గచ్చిబౌలి పీఎసలో ఉన్న హరీశ్‌ను కలిసేందుకు బీఆర్‌ఎస్ నేతలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాగంటి గోపినాథ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు హరీశ్‌ను కలిశారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లోని జగదీశ్వర్‌రెడ్డిని పలువురు నేతలు కలిశారు. హరీశ్‌ను కలిసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన కౌశిక్‌రెడ్డిపై కేసు పెట్టడం దారుణమన్నారు. ఉదయం నుంచి అరగంటకో సెక్షన్ మారుస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పల్లా, ఎర్రబెల్లి మాట్లాడుతూ రేవంత్ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు నేరవేర్చడంలో విఫలమయ్యారని, దానిని ప్రశించినందుకు బీఆర్‌ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాగా హరీశ్ అరెస్టును నిరసిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ కార్యకర్తలు దహనం చేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి, సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, హరీశ్ అరెస్టు చేశారని ఆరోపిస్తూ ఇందుకు నిరసనగా శుక్రవారం నెక్లసరోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసనలు చేపట్టేందుకు బీఆర్‌ఎస్ పిలుపునిచ్చింది.



## సైకో, ఫ్యాక్షనిస్టులా రేవంత్ తీరు: హరీశ్

'సీఎం రేవంత్ రెడ్డి సైకోలా, ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారు. పగ, ప్రతీకారంతో శాడిస్టిక్ ప్రెషర్‌తో పని చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టేందుకు లక్ష్యం చేసుకుంటున్నారు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. కేసులు, ఎఫ్ఐఆర్‌లు పోలీసస్టేషన్లలో నమోదు కావడం లేదని, గాంధీభవన్‌లో తయారు చేస్తున్నారని విమర్శించారు. గచ్చిబౌలి పోలీసస్టేషన్ నుంచి విడుదలైన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడారు. మార్పు.. మార్పు.. అన్న రేవంత్.. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. పోలీసులను అతిగా ప్రయోగించిన ఏ ప్రభుత్వమూ నిలబడదనే సంగతి సీఎం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి శాశ్వతం కాదన్న విషయాన్ని పోలీసులూ గుర్తుంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన నడుస్తోందని విమర్శించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడినైన తనను ఎందుకు అరెస్టు చేస్తున్నారని రాహుల్ గాంధీ అడుగుతున్నారని.. మరి, తెలంగాణలో వాళ్ల పార్టీ ప్రభుత్వం చేస్తున్నదేమిటి? అని మండిపడ్డారు. రేవంత్‌ను బాగుచేయాలని, లేదంటే సీఎంను మార్చాలని రాహుల్‌ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఏడాదిలో ఎన్నడైనా కేసీఆర్ పేరేత్తకుండా మాట్లాడారా? మీరు బూతులు తిడితే మేం భరించాలా? మీకు సూచనలివ్వాలా? అని రేవంత్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని, 12 గంటలైనా మెజిస్ట్రేట్ ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదు? అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిని విడుదల చేసే వరకు నిద్రపోమని, ఆయనకు అండగా ఉంటామన్నారు.

## దేవేంద్ర ఫడ్నవీస్ అనే నేను..

(మొదటి పేజీ తరువాయి)

సింగ్, శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు హేమాహేమీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో మహారాష్ట్రలో గత రెండు వారాలుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ సీఎంతో పాటు ఇద్దరు డిప్యూటీ సీఎంలతో ప్రమాణం చేయించారు. మహాయుతి నేతలను ప్రధాని మోదీ అభినందించారు. ఫడ్నవీస్ కేబినెట్‌లో ఉపముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్ ప్రమాణం చేశారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్తలు, బాలీవుడ్ స్టార్స్‌తో పాటు మాజీ క్రికెటర్ సచిన్ కూడా సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలీవుడ్ స్టార్స్ షారూఖ్‌ఖాన్ , సల్మాన్‌ఖాన్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రణబీర్‌కపూర్, సంజయ్‌దత్ కూడా పాల్గొన్నారు. మహాయుతి కూటమి ఐక్యతను సూచిస్తూ ఫడ్నవీస్, షిండే, అజిత్‌పవార్ ఒకేసారి వేదిక మీదకు విచ్చేశారు. దాదాపు 50 వేల మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాల్లో 230 స్థానాల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. ఏక్‌నాథ్‌షిండే డిప్యూటీ సీఎం పదవిని చేపడుతారా? లేదా? అన్న విషయంపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. అయితే డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసిన తరువాత షిండే ప్రధాని మోదీ ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# సొంతింటి కల నెరవేరాలి




(మొదటి పేజీ తరువాయి)

ఊరు ఉండొచ్చేమో, కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని అన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని గుర్తు చేశారు. ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు కేటాయిస్తే, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ.1.25 లక్షలకు చేరిందని అన్నారు. పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని వివరించారు. ఎలాంటి లోటుపాట్లకూ తావులేకుండా గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ.5 లక్షలు అందజేస్తామని తెలిపారు. తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. వికలాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యతనిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇండ్లు కేటాయించారని అన్నారు. ఆ తర్వాత వారికి ఇండ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదన్నారు. తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో ప్రత్యేక కోటా ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు, ఆదిలాబాద్‌లోని గోండులు, భద్రాచలంలోని కోయలు ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో, తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇండ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదన్నారు. అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్‌లు నిర్మిస్తామన్నారు. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు. పదేండ్లు (2004 నుంచి 2014 వరకు) అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని తెలిపారు. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఇందిరమ్మ ఇండ్లను ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేండ్ల పాలనా కాలంలో కేవలం లక్ష డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ప్రారంభించి 65 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇండ్ల పూర్తికి తాము రూ.195 కోట్లు కేటాయించామని తెలిపారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదన్నారు. కానీ ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్ని నిర్మించుకున్నారన్నారు. గజ్వేల్, జన్వాడల్లో ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్ది భూమి కేటాయించుకున్నారని తెలిపారు. కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. ఆయన చెప్పినట్టు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదన్నారు. కానీ కాలనీకో బెల్టు షాపు పెట్టారని విమర్శించారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమల్లో లోపాలు ఉంటే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుందని చెప్పారు. పేదలకు అన్యాయం జరుగుతుందనే ఆలోచనతోనే ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను సైతం వినియోగిస్తున్నామని తెలిపారు. పునాది స్థాయి నుంచి స్లాబు స్థాయి వరకు ప్రతి దశలోనూ సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించడమే కాకుండా శాఖకు పూర్తి స్థాయి సిబ్బందిని ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్ర ఖజానాను కేసీఆర్‌కు అప్పగిస్తే పదేండ్ల పాలనా కాలం తర్వాత ఆయన రూ.7 లక్షల కోట్ల అప్పుతో తమకు అప్పగించారని అన్నారు. కేసీఆర్ పాలనా కాలంలో చేసిన అప్పులు, తప్పులు సరి చేసేందుకు తమకు సమయం పడుతోం దన్నారు. సీఎంగా, కేంద్రమంత్రిగా పని చేసిన కేసీఆర్ తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారని గుర్తు చేశారు. నాడు ఆ మంచి సంప్రదా యం ఉందన్నారు. దానిని కొనసాగించాలని సీఎం సూచించారు.

# పీఎస్ఎల్‌వీ సీ-59 సూపర్ సక్సెస్..

(మొదటి పేజీ తరువాయి)

గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. పీఎస్ఎల్వీ సి-59 ద్వారా మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. యూరోపియన్ స్పేష్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించంది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యంలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. భవిష్యత్తులో కృత్రిమ సూర్యుడిని సృష్టించడం వంటి ప్రయోగాలకు కూడా ఈ ఉపగ్రహాలు కీలకం కానున్నాయి.



## రొమ్ము క్యాన్సర్‌కు 'క్లిప్ అండ్ బ్లూ' చికిత్స

రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో పూర్తి స్థాయిలో కణతులను తొలగించేందుకు కేరళకు చెందిన వైద్యులు సరికొత్త విధానాన్ని అభివృద్ధి చేశారు. క్యాన్సర్ బాధితుల్లో కీమోథెరపి చేసిన తర్వాత కొన్ని కణతులు మిగిలిపోతాయి. వీటిని గుర్తించి, తొలగించడం ఖరీదైన వ్యవహారం. ఇందుకు ఉపయోగించే వైర్లు, క్లిప్‌ల ధర ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారంగా 'క్లిప్ అండ్ బ్లూ ప్లేస్‌మెంట్' అనే కొత్త విధానాన్ని కేరళలోని ఆలువాలో ఉన్న రాజగిరి హాస్పిటల్‌కు చెందిన వైద్య బృందం అభివృద్ధి చేసింది. 'ఈ ప్రక్రియలో భాగంగా కీమోథెరపీకి ముందే మూడు, నాలుగు సర్జికల్ క్లిప్స్‌ను క్యాన్సర్ కణతుల్లోకి పంపిస్తాం. కీమోథెరపీ తర్వాత అల్ట్రాసౌండ్ ద్వారా ఈ క్లిప్‌లను గుర్తించి, దాంట్లోకి మిథిలీన్ బ్లూ డై పంపిస్తాం. దీంతో కీమోథెరపీ తర్వాత మిగిలిన కణతులను సులభంగా గుర్తించొచ్చు' అని రాజగిరి హాస్పిటల్ ఆంకాలజీ సర్జన్ డాక్టర్ ఆనంద్ ఎబిన్ వివరించారు. ఈ కొత్త విధానం ద్వారా చికిత్స ఖర్చు రూ.30 వేల నుంచి రూ.2 వేలకు తగ్గుతుందని ఆయన తెలిపారు. 'క్లిప్ అండ్ బ్లూ ప్లేస్‌మెంట్' విధానాన్ని అమెరికన్ సొసైటీ ఆఫ్ క్లినికల్ ఆంకాలజీ సైతం గుర్తించింది.

# అవినీతి విచ్చలవిడిగా పెరిగింది..

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకతను తెచ్చుకున్న ప్రభుత్వాన్ని తాను చూస్తున్నానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారనిచెప్పారు. అందుకే రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం అన్నారు. రాజకీయ పార్టీలు సాధారణంగా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి, ఎన్నికలైన తర్వాత దాన్ని చెత్తబుట్టలో పడేస్తాయని వైఎస్ జగన్ చెప్పారు. కానీ, తొలిసారి 2019-24 మధ్య తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తు.చ. తప్పుండా అమలు చేసిందని సగర్వంగా చెప్పగలను అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను ఒక బైబిల్, ఒక ఖురాన్, ఒక భగవద్గీతగా భావిస్తూ 99 శాతం హామీలు అమలు చేసిందని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఏ రంగానికి ఎంతెంత ? ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామన్న వివరాలు ముందే వెల్లడించామని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి ఓ పథకం అమలు చేశారన్నారు. చిన్న పిల్లలకు రూ.15 వేలు, తల్లులకు రూ.18 వేలు, యువకుడికి రూ.36 వేలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ప్రతి కుటుంబానికి తమ ప్రభుత్వం సాయం చేస్తే, టీడీపీ ఇంట్లో ప్రతి ఒక్కరికి సాయం చేస్తామని అన్నట్లు అబద్దాలు చెబుతున్నారన్నారు.



# 8.5 లక్షల కోట్లతో ప్రైవేటు అంతరిక్ష కేంద్రం

అంతరిక్ష వాణిజ్యంలో అపర కుబేరుల హవా నడుస్తున్నది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కక్ష్య నుంచి సురక్షితంగా తొలగించే కాంట్రాక్టును ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ దక్కించుకోగా, కొత్త అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే బాధ్యతను అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఆరిజిన్ సంస్థ తీసుకుంది. ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) కాలపరిమితి ముగుస్తున్నది. 2031 నాటికి ఐఎస్ఎస్ కార్యకలాపాలు ముగుస్తాయి. ఈ నేపథ్యంలో కొత్త అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే బాధ్యతను బ్లూ ఆరిజిన్ సంస్థకు నాసా అప్పగించింది. ఆర్బిటల్ రీఫ్ పేరుతో అభివృద్ధి చేస్తున్న ఈ కొత్త అంతరిక్ష కేంద్రం 8,200 క్యూబిక్ అడుగుల స్థలంలో ఉంటుంది. ఇది మొట్టమొదటి ప్రైవేటు అంతరిక్ష కేంద్రంగా నిలవనుంది. 2027లో దీనిని ప్రయోగించాలని, 2030 నుంచి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ఏకంగా రూ. 8.5 లక్షల కోట్లను బ్లూ ఆరిజిన్ సంస్థ ఖర్చు చేయనున్నది. సయెర్రా స్పేస్,



అమెజాన్, బోయింగ్ వంటి సంస్థలతో కలిసి ఈ సంస్థ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తున్నది. ఇప్పటివరకు ఉన్న అంతరిక్ష కేంద్రాలు కేవలం వ్యోమగాముల కోసం మాత్రమే వినియోగించారు. ఈ కొత్త కేంద్రాన్ని మాత్రం భవిష్యత్తులో అంతరిక్ష పర్యాటకులకు విడిదిగానూ వినియోగించేలా నిర్మిస్తున్నారు. మొదట 10 మందికి సరిపోయే స్థలంలో దీనిని నిర్మిస్తున్నారు. ఆ తర్వాత మరింత విస్తరించనున్నారు. భూ దిగువ కక్ష్యలో ప్రవేశపెట్టే ఈ స్పేస్ స్టేషన్‌కు భారీ కిటికీలు ఉంటాయని, అక్కడి నుంచి భూమిని వీక్షించవచ్చని బ్లూ ఆరిజిన్ సంస్థ తెలిపింది. వ్యక్తిగత, వ్యాపార వినియోగానికి వీలుగా ప్రత్యేక క్వార్టర్లను ఏర్పాటు చేస్తున్నామని, సురక్షితమైన, ఉత్తేజభరితంగా ఉండేలా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించింది.

## చిరుతను పట్టుకుని.. గొంతునొక్కి చంపారు



పలువురిపై దాడి చేసి గాయపర్చిన చిరుతను స్థానికులు పట్టుకున్నారు. ఆ తర్వాత దారుణంగా ప్రవర్తించారు. దాని గొంతునొక్కి చంపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అటవీశాఖ అధికారులు వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం నౌతన్వా పోలీస్ స్టేషన్ పరిధిలోని చక్దా తోలా లాల్‌పూర్ గ్రామ సమీపంలో చిరుతపులి కనిపించింది. కొంతమంది యువకులు దానిని వెంబడించారు. దీంతో ఆ చిరుత రోహిన్ నదిలోకి దూకింది. కాగా, కొందరు వ్యక్తులు ఆ నదిలోకి దిగారు. వృద్ధాప్యం వల్ల అనారోగ్యంతో కనిపించిన ఆ చిరుతను పట్టుకున్నారు. దానిని బయటకు తీసుకువచ్చారు. ఆ తర్వాత కొందరు యువకులు ఆ చిరుత గొంతు నొక్కి చంపారు. అక్కడున్న కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లలో దీనిని రికార్డ్ చేశారు.

## భారత్- చైనా మధ్య దౌత్య సంబంధిత చర్చలు..

భారత్- చైనా మధ్య దౌత్య సంబంధిత చర్చలు జరిగాయి. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ భేటీలో ఇరు దేశాలకు చెందిన అధికారులు సరిహద్దుల్లో పరిస్థితులను సమీక్షించారు. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ, బలగాల ఉపసంహరణకు సంబంధించి ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం అమలుపై సానుకూలంగా చర్చలు జరిగాయని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది.

## రోడ్డు ప్రమాదాల్లో ఏడాదిలో 1.68లక్షల మంది దుర్మరణం.. ఆందోళన వ్యక్తం చేసిన నితిన్ గడ్కరీ

దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా ఏడాది కాలంలో 1.68లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని.. ఇందులో 60శాతం మంది యువకులేనన్నారు. కేంద్రమంత్రి లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాజెక్టుల్లో నిర్లక్ష్యం, టోల్ సెంటర్ల సంఖ్య వరకు పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఎంపీ హనుమాన్ బెనివాల్ లోక్‌సభలో ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వే లోపాలను ఎత్తి చెప్పారు. ఇప్పటి వరకు 150 మంది మృతి చెందారని.. దౌసాలోనే 50 మందిపైగా మరణించారని నాగౌర్ ఎంపీ తెలిపారు. ఎక్స్‌ప్రెస్‌వేపై నియమించిన కాంట్రాక్టర్‌లు, అధికారులపై చర్యలు, విచారణ నివేదికకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి ఆయన బదులిచ్చారు. దేశంలోనే అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే అని, ప్రపంచంలోనే అతి తక్కువ సమయంలో నిర్మించినట్లు తెలిపారు. రూ.లక్ష కోట్ల ఖరీదుతో వేశామన్నారు. పలుచోట్ల రోడ్డు దెబ్బతిందని.. మరమ్మతులు చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంలో నలుగురు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులపై చర్యలు తప్పవన్నారు. నిర్ణీత సమయంలో పనులు చేయాలని కోరుకుంటున్నామని.. కాంట్రాక్ట్‌లు



గడువులోగా పనులు చేయాల్సిందేనన్నారు. ఎవరితో ఏ విషయంలోనూ రాజీపడబోమన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దేశంలో ఏడాది కాలంలోనే 1.68లక్షల మంది మరణించారన్నారు. ఇందులో 60శాతం యువకులే ఉన్నారని.. ఇది విచారకరమన్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు సమాజం సహకరిం చాలన్నారు. ఏ అల్లర్లలోనూ ఇంత మంది చనిపోలేదని.. రోడ్డు ప్రమాదాల్లోనేనన్నారు. చనిపోయిన వారిలో 60శాతం మంది బాలబాలికలు ఉన్నాయన్నారు. మహా రాష్ట్ర శాసన మండలిలో తాను ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో గాయపడితే నాలుగుచోట్ల ఎముకలు విరిగా యని.. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్నానన్నారు. రోడ్డు భద్రత విషయంలో ఎంపీలు సైతం సహకరించాలని కోరారు.

## ప్రతిపక్షాల వినూత్న నిరసన

అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)తో విచారణ జరిపించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం ఉభయ సభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. 'మోడీ-అదానీ ఏక్ హై, అదానీ సేఫ్ హై' ప్రింటెడ్ టీ షర్ట్‌లను ధరించి ఆందోళన చేపట్టారు. 'మోడీ-అదానీ భారు భారు' అని నినాదాలు చేస్తూ పార్లమెంట్ పాత భవన్ ముందు బైటాయించారు. ఆ తర్వాత పార్లమెంట్ పాత భవనం నుంచి పార్లమెంట్ కొత్త భవనం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం 'అదానీ ముడుపులతో ఎవరికి లాభం దక్కింది మోడీ' అని రాసి ఉన్న ప్లకార్డులతో పార్లమెంట్ ముఖ ద్వారం (మకర ద్వార్) వద్ద నిలబడి ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, ఆర్జేడీ, ఎస్పీపీ, డీఎంకే, ఆప్, ఐయూఎంఎల్, కేరళ కాంగ్రెస్, ఎండీఎంకే తదితర పార్టీల నేతలు ప్లకార్డులు పట్టుకుని మోడీ సర్కార్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 'మోడీ-అదానీ ఏక్ హై, అదానీ సేఫ్ హై' ప్రింటెడ్ వైట్ టీషర్ట్‌తో సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. అదానీపై మోడీ విచారణ జరపలేదనీ, ఎందుకుంటే అది మోడీ తనపైన వేసుకునే విచారణగానే ఉంటుందని అన్నారు.

# షిండే శకం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు : సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు

మహారాష్ట్రలో గత పది రోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెరపడింది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ఖరారైన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని బీజేపీ బుధవారం అధికారికంగా ప్రకటించింది. డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు ఎన్నికయ్యారు. ఇవాళ సాయంత్రం 5:30 గంటలకు ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇక షిండే శకం ముగిసింది' అని వ్యాఖ్యా నించారు. ఏక్‌నాథ్ షిండేని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు. 'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు. ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు. కాగా, బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు,



కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

### ఉప ముఖ్యమంత్రులుగా షిండే, పవార్

ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్య మంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివ రకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.



## పోలీసులపై రాళ్లదాడి.. పోలీస్ అధికారికి గాయాలు

ఇరానీ గ్యాంగ్ సభ్యులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఒక పోలీస్ అధికారి గాయపడ్డారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఇరానీ గ్యాంగ్ సభ్యులు చైన్ స్నాచింగ్‌లతో సహా పలు నేరాలకు పాల్పడుతున్నారు. ముంబైలోని అంధేరీ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసుల బృందం క్రిమినల్ కేసులో నిందితుడిని పట్టుకునేందుకు బుధవారం రాత్రి అంబివ్లీ ప్రాంతానికి వెళ్లింది. కాగా, ఈ సందర్భంగా ఇరానీ గ్యాంగ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఈ సంఘటనలో ముంబై పోలీస్ అధికారి గాయపడ్డారు. అయితే రాళ్లదాడికి పాల్పడిన వారిలో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.



## సుప్రీంకోర్టు జడ్జిగా మన్మోహన్ ప్రమాణం

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మన్మోహన్ (61) గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. ఆయన చేత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్య 34 (సీజేఐతో సహా). ప్రస్తుతం జస్టిస్ మన్మోహన్‌తో కలిపి 33 మంది న్యాయమూర్తులు ఉన్నారు.



## ప్రమాణ స్వీకారం సందర్భంగా షిండే సొంత ప్రసంగం.. షాకైన నేతలు

మహారాష్ట్రలో కొన్ని రోజులుగా కొనసాగిన రాజకీయ ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా, శివసేన నేత ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అయితే మహాయుతి కూటమిని చివరివరకు టెన్షన్‌కు గురి చేసిన ఏక్‌నాథ్ షిండే ప్రమాణ స్వీకారం సందర్భంలో కూడా దానిని కొనసాగించారు. కాగా, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం ప్రక్రియను ప్రారంభించారు. అయితే షిండే అక్కడున్న స్క్రిప్ట్‌ను చదవడానికి బదులు సొంతంగా ప్రసంగించారు. 'నా గురువు ధర్మవీర్ ఆనంద్ దిఘేని స్మరించుకుంటూ హిందూ హృదయ్ సామ్రాట్ బాలాసాహెబ్ ఠాక్రేకు నా ప్రణామాలు. ప్రధాని మోదీ బలమైన నాయకత్వం, హోంమంత్రి అమిత్ షా ఆశీర్వాదంతో, మహారాష్ట్రలోని 13 కోట్ల మంది ఓటర్ల మద్దతుతో..' అని మాట్లాడసాగారు. దీంతో వేదికపై ఉన్న మోదీ, అమిత్ షాతో సహా ముఖ్యనేతలు షాక్ అయ్యారు. ఏం జరుగుతుందో తెలియక అయోమయం చెందారు. మరోవైపు ఏక్‌నాథ్ షిండే ప్రసంగాన్ని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ అడ్డుకున్నారు. ప్రమాణ స్వీకార ప్రక్రియను మళ్లీ ప్రారంభిస్తూ తిరిగి 'నేను' అని అన్నారు. దీంతో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా షిండే ప్రమాణ స్వీకారం చేశారు. అయితే షిండే ప్రమాణ స్వీకారం చెల్లినప్పటికీ సంబంధిత ప్రోటోకాల్‌ను ఆయన పాటించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.



## నేడు రైతుల చలో ఢిల్లీ శంభు సరిహద్దు నుంచి పాదయాత్ర

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై రైతులు మరోసారి పోరాటానికి సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా ఇప్పటికే శంభు సరిహద్దుకు వేలాది మంది రైతులు చేరుకున్నారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్ల సాధనకు గతంలోనే ఉద్యమాలు ప్రారంభించిన రైతులు.. దానిని కొనసాగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలి జాతగా శంభు, ఖనౌరి సరిహద్దుల నుంచి రాజధాని ఢిల్లీకి పాదయాత్ర చేయాలని రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు శంభు సరిహద్దు నుంచి 101 మంది రైతులతో తమ పాదయాత్ర ప్రారంభమవుతుందని కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) సమన్వయకర్త శర్వణ్ సింగ్ పాంధేర్ తెలిపారు. గురువారం ఆయన శంభు సరిహద్దులో మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు కూడా ప్రభుత్వం తమ పాదయాత్రను అడ్డుకుంటే అది తమ నైతిక విజయం అవుతుందని అన్నారు.

డిమాండ్ల సాధనకు రైతుల పాదయాత్రను పురస్కరించుకుని ఇప్పటికే ఎన్‌హెచ్ 44పై రైతులు పెద్దయెత్తున గుమిగూడి ఉన్న క్రమంలో హర్యానా, పంజాబ్‌లు శంభు సరిహద్దుకు రెండు వైపులా భద్రతను మరింత పటిష్ఠం చేశాయి. ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించే 163 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. కేంద్ర పారా మిలటరీ బలగాలను ఇప్పటికే మోహరించారు. గురువారం హర్యానా పోలీసులు పంజాబ్ వైపు సరిహద్దులో అదనంగా మూడంచెలబారికేడ్లనుఏర్పాటు చేశారు.



## నల్తూరు గ్రామంలో కంకర క్వారీ క్రషర్‌ను పరిశీలించిన అధికారులు

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం నల్తూరు గ్రామ పరిధిలో 160 సర్వే నెంబర్ భూమిలో గత కొన్ని రోజులుగా క్రషర్ యాజమాన్యం జెసిబి హిటాచితో చదును చేస్తున్న సమయంలో . గ్రామస్థులు అడ్డుకొని సంబంధిత జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిన్నారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వగ సమస్యను తెలుసుకున్న అధికారులు ఈరోజు మైనింగ్ ఏడి మధుసూదన్ మరియు ఎమ్మార్వో బిక్షపతి, పోలీస్ అధికారులతో కలసి క్రషర్ కు సంబంధించిన సర్వే నెంబర్ 160 ను పరిశీలించారు. ఈ క్రమంలో గ్రామస్తులు కంకర క్రషర్ లు మాకు వద్దని ఆందోళనకు చేశారు. ఈ క్రషర్ ల వల్ల పంటలు పండవని, పాడి జీవాలకు కూడా నష్టం కలుగుతుందని వాతావరణం కూడా కాలుష్యంగా అవుతుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి సంబంధించి 160 సర్వే నెంబర్ కి సంబంధించిన ప్రభుత్వ భూమి ఒకటే ఉందని దీనివల్ల ప్రజల ప్రాణాపాయం కలిగే అవకాశం కూడా ఉందని వారు ఆందోళన చెందారు. తక్షణమే క్రషర్ లైసెన్స్ ఆనుమతులను రద్దు చేయాలనీ కోరడంతో అధికారులు సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి జెసిబిలను తక్షణమే తీసి వేయాలాని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నరు.

## కొత్తకొండ దేవస్థానం చైర్మ గా చంద్రశేఖర్ గుప్తా?

**భీమదేవరపల్లి, డిసెంబర్ 5( ప్రజా తీర్పు విలేఖరి)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్త కొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్గాకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కొత్తపెల్లి గ్రామానికి చెందిన కొమరవెల్లి చంద్రశేఖర్ గుప్తాను నియమించడానికి స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపారు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి లేని సమయంలోనే ఆ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే కాకుండా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవడమే కాకుండా గతంలో ఇదే దేవస్థానం చైర్మన్గా చంద్రశేఖర ను అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ చంద్రశేఖర్ ను మళ్లీ కొత్తకొండ దేవస్థానం చైర్మన్ గా నియమించడానికి మొగ్గు చూపినట్లు తెలిపాయి ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు దేవస్థానం చైర్మన్ గా మంత్ర పొన్నం ప్రభాకర్ నమ్మకం ఉంచి నియమిస్తే కృషి చేస్తానని అన్నారు

## అక్రమ నిర్మాణం ... పట్టించుకోని ప్రభుత్వ అధికారులు...

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:గచ్చిబౌలి:**



గచ్చిబౌలి లో అక్రమ నిర్మాణం ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని సామజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే లింగంపల్లి సర్కిల్ 21 మున్సిపల్ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ ఇందిరా నగర్ యూసిఓ బ్యాంక్ లైన్ ప్రాంతంలో భారీ అక్రమ నిర్మాణం జరుగు తున్న ప్రభుత్వ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అంటే బిల్డర్స్ ఇచ్చే ఆమ్యామ్యాలకు ఆశపడి అటు చూడటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అదికారుల కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు జరుగు తున్నాయి అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మరి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఉన్న ఫలితం సున్నా అని పలువురు ఆరోపిస్తు న్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడకుండానే అందినకాడికి దండుకుంటున్నారని అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## రామాలయం జట్టు పై ఘన విజయం సాధించిన భద్రాచలం మీడియా జట్టు..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 05**


భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం మధ్యాహ్నం రామాలయం మరియు భద్రాచలం మీడియా జట్లకు మధ్య జరిగిన మ్యాచ్ లో మీడియా జట్టు అత్యధిక పరుగుల తేడాతో రామాలయం జట్టు పై ఘన విజయం సాధించింది.మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ యెంచుకున్నా మీడియా జట్టు నిర్ణీత 10 ఓవర్లు ముగిసే సరికి కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయాయి 174 పరుగుల భారీ స్కోర్ సాధించింది.. అనంతర%శీ% బ్యాటింగ్ కి దిగిన రామాలయం జట్టు లక్ష్య చేధనలో తడబాటుకు గురై 10 ఓవర్లలో కేవలం 103 పరుగులు మాత్రమే సాధించి ఘోర పరాభవం సవి చూసింది..ధీంతో భద్రాచలం మీడియా జట్టు 70 పరుగుల భారీ అధిక్యం తో గెలిచి సెమిస్ బెర్త్ కరారు చేసుకుంది.ఇక మ్యాచ్ లో కేవలం 22 బంతుల్లో 53 పరుగులు చేయడమే కాకుండ బౌలింగ్ లోను తన నైపుణ్యాన్ని చాటిన అన్వేష్ రెడ్డి కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ధక్కింది.ఈ సందర్భంగా జట్టు విజయం లో కీలక పాత్ర పోశించిన సభ్యులను అభినందించిన సీనియర్ రిపోర్టర్లు అనిల్ రెడ్డి,కుప్పాల నాగరాజు,మొగపు ఆనంద్,సలీం మరియు బంధు కిరణ్..



# హామీలను విస్మరించి పేద ప్రజలకు మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

## బిజెపి జన సభలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 05)**



ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 1 నుండి ఐదవ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు పరచకుండా మోసం చేస్తుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు 12,000,కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, ఇంటర్మీడియట్ బాలికలకు స్కూటీలు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై అసెంబ్లీలో బిజెపి ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు ఎండగడతామన్నారు, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, నాయకులే తన బలమని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవ్వరికి భయపడ వద్దన్నారు. కాంగ్రెస్ సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలు చోటవున్న వివక్ష చెబుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కలవడం జరిగిందని వచ్చే బడ్జెట్లో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తామన్నారు. ముధోల్ నియోజకవర్గంలో తన ఏడాది పాలనలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేశానని, నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం మెడలు వంచి, అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 30 కోట్ల రూపాయలతో ముధోల్ నుండి పంచగుడి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. తన హయాంలోనే సిరాల ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిప్రి ఎత్తిపోతల పథకానికి 19 కోట్ల రూపాయల నిధులతో పాటు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1500 ఎకరాలకు అదనంగా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గడ్డేన్న వాగు ప్రాజెక్టు ద్వారా గతంలో లేని విధంగా అదనపు గ్రామాలకు సాగునీరుస్తున్నామన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 30 డాక్టర్ల నియమించి ఐసియూ ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు ప్రోగ్రాం కమిటీ నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,చార్జి షీట్ ను చదివి వినిపించారు. మహిళలు, రైతులు, విద్యార్థులు ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయాన్ని సభలో వినిపించారు.

**జనసభ విజయవంతం**

ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడుతూ చేపట్టిన జనసభ విజయవంతమైంది. మండలాల నుండి పెద్ద మొత్తంలో జనం, నాయకులు కార్యకర్తలు ఎస్ఎస్‌జిన్నింగ్ ఫ్యాక్టరీ కి చేరుకున్నారు. కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామ్ నాథ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడి సమ్మె రాజు, పైడిపల్లి గంగాధర్, బిజెపి ప్రోగ్రాం జిల్లా సహా కన్వీనర్ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు మహిళా నాయకులు, మండలాల అధ్యక్షులు, జిల్లా పదాదికారులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి......!

### సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి.... ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ కి వినతి పత్రం అందించిన సిఐటియు.....!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 05**

ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పనిచేయలేని పరిస్థితులలో కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి, రమణ ,అంజలి, కుమారి, మమత, బాయమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**

మండలంలోని గర్ల్స్ హై స్కూల్, నరసింహ పల్లె,దాచారం, తలారం పల్లె, బేగంపేట,గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి ఈ .శ్రీనివాస్ రెడ్డిగురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గదిలో వంటను పరిశీలించి విద్యార్థులతో భోజనం చేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని విద్యార్థులకు పదిలో 10 జిపిఏ వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రోజువారి తెలిపే మెనూ బోర్డును ప్రతి స్కూల్లో ఉంచాలని ఆదేశించారు. ఆయన వెంట మండల విద్యాధికారి మహతి లక్ష్మి ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## సంవత్సర పాలనలో రజకుల అభివృద్ధి శూన్యం...

### తెలంగాణరజక నేత సుంకెటపోశెట్టి

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 05)**

తెలంగాణాలో, రేవంత్ రెడ్డిసంవత్సర పాలనలో రజకజాతి కి ఎలాంటి అభివృద్ధి జరగలేదనడం లొ అతిశయోక్తి లేదు. కోఠి లోని మహిళా విశ్వ విద్యాలయానికి, చాకలి ఐలమ్మ నామకరణం చేశారు. మరియు ఐలమ్మకుటుంబంనుండి ఒకరికి రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ ప్రకటించారు. కాని ఇంతవరకు ఎలాంటినియామకం, ప్రమాణ స్వీకారం లేదు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాపితంగా ఎన్నో కార్పొరేషన్, ఫెడరేషన్, చైర్ పర్సన్ లను నియమించారు. కాని రాష్ట్ర రజక ఫెడరేషన్ చైర్ పర్సన్, వాసర్ మన్ ఫెడరేషన్ చైర్ పర్సన్ ను, నియమించడంలో, ఆంతర్యమేమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వంరజక జాతికి సమాధానం, చెప్పాల్సిన నైతిక బాధ్యతఉందని తెలంగాణారజక బీసీ. ఏ. హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి ప్రశ్నించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, నూతన సంవత్సరం లొ రజక జాతి అభివృద్ధి కోసం, వాసేర్ మన్ ఫెడరేషన్ చైర్ పర్సన్ పాలక మండలి నీ నియమించి, 500కోట్ల నిధులను విడుదల ను చేయాలనీ, 50.సంవత్సరాలు, నిండిన ప్రతి రజక వృత్తి ధారునికి 5వేల రూ. పెన్షన్ మంజూరు చేయాలని, రజక నిరుద్యోగ యువతకు ఎలాంటి షరతులు లేని 50. శాతం సబ్సిడీ తొ కూడిన 10. లక్షల రు.అందచేయాలని, ప్రభుత్వా నామినేట్ పదవులలో రజక జాతికి పెద్ద పీట వేయాలని, రజకుల చిరకాలపు డిమాండు, ఐనా ఎస్సీ జబితాపై కసరత్తు చేయాలనీ సుంకెటపో శెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంతె కాక రానున్న స్తానిక ఎన్నికలల్లో బీసీ లోని ఎ. బి. సి. డి వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లను అమలు చేసి రజక జాతికి చెందిన నాయకత్వానికి, అభివృద్ధి చేయాలని, చేయని ఎడల రానున్న స్తానిక ఎన్నికలల్లో రజక జాతి సత్తా ఏమిటో చూయించు తామని ఆయన డిమాండ్ చేశారు.



# ప్రజాపోరాటాలతోనే సిగ్గులేని ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాడుతాం

## పదేళ్ల కెసిఆర్ పాలన కంటే పది నెలల రేవంత్ పాలన మరీ దారుణం

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది

## ఉత్సవాల వేళ ప్రకృతి ప్రకోపించి భూకంపం సృష్టించింది

## హుజురాబాద్ బిజెపి సభలో నిప్పులు చేరిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**



ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏకంగా 10 సంవత్సరాల పాటు అధికారం చలాయించిన కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఏ స్థాయిలో ప్రజలు.... అన్ని వర్గాల సోదరులు వంచనకు గురయ్యారో.. అంతకంటే దారుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 10 నెలల స్వల్ప వ్యవధిలోనే తెలంగాణ సమాజాన్ని దారుణంగా మోసగించిందని... అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకొని ప్రజా పోరాటాలతోనే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు భారతీయ జనతా పార్టీ అవిశ్రాంతంగా పోరాడుతుందని ఆ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అవుతున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ విజయోత్సలను జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందని... ప్రతిరోజు ప్రతిక్షణం అబద్ధాలతో ఈ ప్రభుత్వం కొనసాగుతున్నదని... అందువల్లనే కొంత సమయం ఇచ్చి తప్పనిసరి పరిస్థితుల్లో తమ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరవధిక ఉద్యమాలు చేయడానికి సిద్ధమై దశలవారీగా ప్రజల ముందుకు వస్తున్నదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం రాత్రి హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎర్రబెల్లి సంపత్ రావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని వ్యవసాయదారులందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కూడా పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయలేదని... రాష్ట్రంలో నేటికీ కూడా రుణమాఫీ అందని రైతులు 50% వరకు ఉన్నారని కృష్ణారెడ్డి తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వెంటవెంటనే కల్పిస్తామని చెప్పి ఆ విషయంలో కూడా దొంగలెక్కలతో నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని... నిరుద్యోగులకు నెలనెలా నిరుద్యోగ భృతి ఇస్తామని... కళాశాల విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని... గృహిణులకు నెలనెలా 2500 చొప్పున వేతనం ఇస్తామని... రైతు కూలీలను... కౌలుదారులను ఆర్థికంగా ఆదుకుంటామని... వికలాంగుల విషయంలో ప్రత్యేక చొరవ చూపుతామని ఇలా అనేక రకాలైన హామీలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెలలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా దాటవేత విధానాన్ని అవలంబిస్తున్నట్లు కృష్ణారెడ్డి ద్వజమెత్తారు. తెలంగాణలో అమలు కానీ పథకాలను కర్ణాటక.. మహారాష్ట్ర ఎన్నికలలో తెలంగాణ ఫార్ములాను అక్కడి ప్రజలపై... ఆ ప్రాంత ఓటర్లపై రుద్దడానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు ఎంతగా ప్రయత్నించినప్పటికీ ఆయా రాష్ట్రాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పిన విషయాన్ని నిన్న మొన్న జరిగిందని ఆయన గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల పాటు నరకయాతన అనుభవించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదో మేలు జరుగుతుందని ఆశించి ఆ పార్టీకి పట్టం కడితే పది నెలలు గడవకముందే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు రేవంత్ సర్కార్ చుక్కలు చూపిస్తున్నదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మంత్రులకు... ఎమ్మెల్సీలకు... పార్లమెంట్... శాసనసభ్యులకు ఇలా వీరందరూ ఒకే సమస్యపై విభిన్నమైన వాదనలు వినిపిస్తున్నారని... ముఖ్యమంత్రి అభిప్రాయాలకు... వీరందరి అభిప్రాయాలకు మధ్యన ఎలాంటి పొంతన ఉండడం లేదని జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పూర్తిగా గాడి తప్పిందని... ప్రజల ఆలోచన విధానాలను డైవర్ట్ చేయడం కోసం అనవసరమైన విషయాలను తెరమీదకు తీసుకు రావడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. తమ పాలన ఏడాదిలోనే అద్భుతంగా ఉందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల వారిగా ఉత్సవాలను జరుపుకోవడం సిగ్గుగా అనిపిస్తోందని... ఏమాత్రం సిగ్గులేని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు భారతీయ జనతా పార్టీ నిరవధిక నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటుందని ఆయన ప్రకటించారు. రుణమాఫీ విషయం లో అధికారుల లెక్కలకు... బ్యాంకర్లు ప్రకటించిన వివరాలకు... ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలకు ఏమాత్రం పొంతన లేదని ఆయన పేర్కొన్నారు. మొన్నటికి మొన్న జరిగిన మహారాష్ట్ర ఫలితాలతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయిందని ఆయన స్పష్టం చేశారు. నెలలో పది సార్లు ఢిల్లీకి వెళ్లి అక్కడి కాంగ్రెస్ నేతలపై ఆధారపడి సమయాన్ని వృధా చేస్తున్నారే తప్ప... మెరుగైన పాలనను అందించే విషయంలో రేవంత్ సర్కార్ ఏ మాత్రం చొరవ చూపడం లేదని విమర్శించారు. 10 నెలల రేవంత్ రెడ్డి పరిపాలన చూసిన తెలంగాణ సమాజం విసుగెత్తి పోయిందని... కాంగ్రెస్ పార్టీ స్థానంలో ప్రత్యామ్నంగా వేరే పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నదని... గత పదేళ్ల కెసిఆర్ పాలన ఎలాగో అనుభవించామని... నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రజలు అభిప్రాయ పడుతున్నట్లు కృష్ణారెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై భారతీయ జనతా పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలలో పార్టీకి సంబంధించిన అన్ని విభాగాల నాయకులు... ప్రజా ప్రతినిధులు.. యువకులు... నిరుద్యోగులు.. వ్యవసాయ కూలీలు... రైతు సోదరులు... మహిళలు పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. పార్టీకి సంబంధించిన ప్రతి కార్యకర్త రానున్న రోజులలో మరింతగా శ్రమించాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన గాడి తప్పిందని... 66 మోసాలతో 420 అబద్దపు ప్రకటనలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తి కాకముందే ప్రజావిశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని... ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించ బోతున్నదని సంపత్ రావు స్పష్టం చేశారు. హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాట్లాడుతూ హుజరాబాద్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా ఉందని... ఏ కార్యక్రమం ఈ ప్రాంతంలో చేపట్టినను విజయవంతంగా అమలు చేస్తున్నామని... నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుండడం శుభ పరిణామం అని గంగిశెట్టి రాజు తెలిపారు. ఈరోజు జరిగిన కార్యక్రమానికి జమ్మికుంట హుజురాబాద్ ఇల్లంతకుంట వీణవంక కమలాపూర్ చల్లూర్ వావిలాల తదితర ప్రాంతాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హుజురాబాద్ బహిరంగ సభకు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల గంగిశెట్టి రాజు కృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంటకు సంబంధించిన ఒక నాయకుడు మాట్లాడుతూ హుజురాబాద్లో ప్రస్తుత సెట్టింగ్ శాసనసభ్యులైనా పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి.... అనవసరమైన రాజకీయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని... కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి పట్ల హుజురాబాద్ నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత ఉందని... ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి ఇంతవరకు పరిష్కరించలేదని... రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ ఆయన వ్యవహార శైలి నీ.... ఆయన పరిధిలో ఇకపై ప్రతిరోజు ప్రశ్నిస్తూనే ఉంటుందని వెల్లడించడం చర్చనీయాంశంగా తయారయింది. ఈ కార్యక్రమంలో చెన్నమనేని నరసింహారాజు బింగి కరుణాకర్ పుప్పాల రఘు విద్యాసాగర్ రెడ్డి నిర్మల రెడ్డి ముత్యంరావు జల్లి సుధాకర్ తుమ్మ శోభన్ బాబు కేసరి శేషయ్య శ్రీరామ్ శ్యాం శీలం శ్రీనివాస్... కౌన్సిలర్ వెంకట్ రెడ్డి నల్ల సుమన్ రాముల కుమార్ జీడి మల్లేష్ జమ్మికుంట సంపత్ రావు రామిడి ఆదిరెడ్డి సింగిరెడ్డి తిరుపతిరెడ్డి కట్కూరి అశోక్ రెడ్డి... భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత... ప్రముఖ ఆర్యవైశ్య నాయకులైన గంగిశెట్టి ప్రభాకర్... అలాగే పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ బహిరంగ సభ కార్యక్రమానికి హాజరైనట్లు హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు అయిన గంగిశెట్టి రాజు మీడియా ప్రతినిధులకు తెలిపారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన యువజన అధ్యక్షులు



**ప్రజాతీర్పు , 5 డిసెంబర్ 2024 మల్యాల**

**( రమేష్ వంగల - బ్యూరో ఇంచార్జి జగిత్యాల )**

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గురువారం రోజున కరీంనగర్ లో గల ఇంటివద్ద కల్సిన పలువురు యువజన అధ్యక్షులు. ఇటీవల నిర్వహించిన యువజన ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికలలో కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు గా ముత్యం శంకర్ గౌడ్ , మల్యాల మండల యువజన అధ్యక్షుడిగా శనిగరపు తిరుపతి, ఉపాధ్యక్షుడిగా నాగులపేట సంజీవ్ గౌడ్ లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించి వారికి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి , పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని ఈ సందర్భంగా సూచినారు. ఈ కార్యక్రమం లో నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మ్యాక లక్ష్మణ్ , వెల్మ లక్ష్మారెడ్డి. , వీరబత్తిని ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## 100 డేస్ టీ బి కాంపెయిన్ ప్రోగ్రాంపై ఒక్కరోజు ట్రైనింగ్

### ముఖ్యఅతిథిగా డాక్టర్ భాస్కర్ నాయక్ డి ఎం హెచ్ ఓ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 05**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో డాక్టర్ భాస్కర్ నాయక్ డి ఎం%డ% హెచ్ ఓ అధ్యక్షతన ట్రైనింగ్ అండ్ సమావేశ హాలు పాల్వంచ నందు 100 డేస్ టీ బి కాంపెయిన్ ప్రోగ్రాం పై ఒక్కరోజు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ గణ హూ టిబి కన్సల్టెంట్ మాట్లాడుతూ దేశంలో 347 జిల్లాలను ఎంపిక చేశారు అందులో భాగంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కూడా ఉన్నది కాబట్టి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ స్థాయిలో లో అన్ని పంచాయతీలలో క్షయ వ్యాధి పై ప్రచారం చేస్తూ క్షయ వ్యాధి అనుమానితుల స్క్రీనింగ్ చేయాలని తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాస్ బ్యాక్టీరియాలజిస్ట్ ఎస్టిడిసి హైదరాబాద్ జిల్లాలో ఉన్న పంచాయతీలన్నీ టీబీ ముక్త్ పంచాయితీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు చేయాలని తెలియజేశారు. క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, చాతిలో నొప్పి, అలసట, రాత్రులు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడటం, మెడలు దగ్గర చంకలు గజ్జల్లో గడ్డలు వంటివి వంటి ఉన్నట్లయితే దగ్గర్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు వెళ్తే తెమాడ పరీక్ష, ఎక్రే పరీక్ష ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు మింగినట్లయితే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చునని క్షయ వ్యాధిగ్రస్తుడు మందులు వాడుతున్నంతకాలం పోషకాహార నిమిత్తము ప్రభుత్వం వారు 1000 పేషెంట్ ఖాతాలో చెమ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ సాయి కళ్యాణ్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ టిఈపి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన ఏఏఎం, టిబిఎన్జీవోస్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ గ్యారంటీలపై పోరాటం కొనసాగిస్తాం

### బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ హామీలు అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.గురువారం కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలకు నిరసనగా సిద్దిపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం గాంధీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి,విద్యాసాగర్ లతో కలిసి మాట్లాడారు.ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవ సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజల బతుకు పెనమ్మీది నుండి పోయిలో పడ్డ చందంగా మారిందన్నారు.రేవంత్ రెడ్డి,కేసిఆర్ ఇద్దరూ ఒకే రకమైన పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకటే అన్నారు.అవినీతి చేసిన నాయకుల పై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ దేశానికి పట్టిన దరిద్రం అని కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడతారని మోహన్ రెడ్డి అన్నారు.బిజెపి నాయకులు విభీషన్ రెడ్డి, కోడూరి నరేష్,బైరి శంకర్,ఉమా సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో 15 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభం

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో సిఫిల్ కాలనీ లో 15 లక్షలతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కిషోర్,సిఫీల్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కృష్ణ, ఓం రాజ్,సోమయ్య,శేషగిరి రావు, చంద్రకళ,చంద్రకాంత్, పెడి రాజు, సుష్మిత, కిరణ్ కుమార్, సంధ్యా, వనమాల, వీణ, వెంకటేశ్వర్లు, మాధవి, నాగేశ్వర్ రావు తదిరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**

స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాబిషేకం, నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## మాధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నగేష్ నాయక్ నియామకం....

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

మాధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన సందర్భంగా నగేష్ నాయక్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యం రావు ని మర్యాదపూర్వకంగా కలిసి నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.



## ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమాలు...


**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ లోని శిల్పరామం దగ్గర గల మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరికరించి అభివృద్ధి చేసిన జంక్షన్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ , తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రంగారెడ్డి , డీసీ మోహన్ రెడ్డి , డీసీ ముకుంద రెడ్డి , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ల తో కలిసి ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరికరించి అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అని , దేశ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అన్ని హంగుల తో ,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగినది. ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలి ని తీర్చిద్దిద్దడం జరిగినది, చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన ఏర్పాట్లు చేయడం జరిగినది, పిల్లలు, వృద్ధులు ,ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా , కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం జరిగినది అని , నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని పీఏసీచైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సమ్మారెడ్డి, మంత్రి ప్రగడ సత్యనారాయణ రావు, శ్రీను,పింటు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్యాన్న బోజనాలను తనిఖీ చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

మహేశ్వరం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి గారి ఆదేశానుసారం బాలాపూర్ మండల్ జల్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మద్యాన్న భోజనం తనిఖీ చేసిన జల్ పల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు.విద్యార్థులతో పాటు భోజనం చేస్తూ నిత్యం అందించే భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ మాట్లాడుతూ పాఠశాల స్టోర్ రూములో బియ్యానికి పురుగులు పట్టిఉన్నాయి.సన్నబియ్యానికి బదులుగా దొడ్డు బియ్యం వండుతున్నారు,ముప్పై మంది విద్యార్థులు ఇంటినుండి భోజన బాక్సులు తెచ్చుకుంటున్నారు.ఎందుకిలా చేస్తున్నారని స్కూల్ %ఎచ్‌ఎం% గారిని సిబ్బందిని విచారించగా ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం అలా వస్తున్నాయి మిమేమి చేయగలం కొందరు విద్యార్థులు ఇంటి నుండి బోజనం తెచుకుంటున్నారని గత ప్రభుత్వంలో చాలా బాగుండేదని వారు చెప్పడం గమనార్హం.మీకు ఎటువంటి ఇబందులు కలిగిన ఎల్లవేళలా అండగా మేము ఉంటామని మా విద్యార్థిలకు భరోసా ఇస్తున్నాలి. కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు హిద్రిస్ జాంగిర్ సిద్దు బి.అరవింద్ కుమార్ వై శ్రీనాథ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# బాసర ఐఐఐటి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

### రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 05)**



బాసర ఐఐఐటీ ని విద్యా కమిషన్ చైర్మన్ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి గురువారం సందర్శించి విద్యార్థులు, అధికారులతో కలిసి ముఖా ముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన అంశాలను చర్చించారు. విద్యా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరంగా చర్చించారు. విద్యార్థుల అభిప్రాయాలు, వారి అవసరాలు, సమాధా నాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ఐఐఐటీ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటి లో ప్రవేశాలు పొందారన్నారు. విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ, క్యాంపస్ వాతావరణం, బోధన నాణ్యత, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించు కోవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. వర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, తదితర సౌకర్యాలను అధికారులు విద్యా కమిషన్ చైర్మన్ కి వివరించారు. అనంతరం వంటగది, తరగతి గదులు, బాలికల వసతి గృహాన్ని పరిశీలించి అధికారులకు విద్యా కమిషన్ చైర్మన్ పలు సూచనలు చేశారు. వంటగదిలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థు లకు అందుబాటులో ఉండే సదుపాయాలు, ఫర్నిచర్ స్థితి, బోధన సామగ్రి, సాంకేతిక వనరుల అందు బాటులో ఉంచాలని సూచించారు. మ్యూజిక్, జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, సందర్శించి భద్రతా చర్యలు, సీసీటీవీ, సెక్యూరిటీ, మంచినీటి సరఫరా పరిశీలించి పరిశుభ్రత ను పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం బాసర మండలంలోని బిద్రెల్లి ప్రభుత్వ పాఠశాలను విద్యా కమిషన్ చైర్మెన్ సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, తరగతి గదులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి తనిఖీ చేసి ఆయా పాఠశాలలు వసతి గృహాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగా యలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజన శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం నర్సాపూర్ కేజీబీవీ ని సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన, రుచి కరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమా లలో విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఐ ఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురళీదర్శన్, కార్యాలయ పర్యవేక్షకులు రణధీర్ సాగి, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, శ్రీనివాస్, ముధోల్ మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు పవన్ చంద్ర, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ఆర్టిసి సేవలు భేష్

### తొలి పథకానికి అపూర్వ స్పందన

### సిబ్బంది. ప్రయాణికులతో మర్యాదగా మెలగాలి.

### ఆర్టిసి కార్మికుల శ్రేయస్సుకు కృషి. ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 05**



ప్రజాపాలన నిర్వహణలో ఆర్ టిసి సేవలు భేష్ అని, ప్రభుత్వం, అధికారంలోనికి వచ్చిన తర్వాత చేపట్టిన తొలిపథకం ఇదే కావడం, ఆ పథకానికి అపూర్వ స్పందన రావడానికి సిబ్బంది కృషి అమోఘమని కొత్తగూడెం ఎంఎల్ కూనంనేని సాంబశివ రావు అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం కొత్తగూడెం ఆర్టిసి డిపో ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 9వ తేదిన మహిళకు ఉచిత బస్ రవాణా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఈ పథకానికి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ఈ పథకం అమల్లోనికి వచ్చిన తర్వాత ఆర్టిసి లాభాల బాటపట్టిందన్నారు. ఎన్నో ఏళ్లుగా నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఆర్టిసి ప్రస్తుత ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా మహిళలు ఉచితంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో రాష్ట్రం మొత్తం పర్యటించవచ్చని అన్నారు. ఇళ్లకే పరిమితమైన మహిళలు నేడు ఉద్యోగ, ఉపాధి రంగాల వైపు దృష్టి సారించేందుకు కృషి చేస్తున్నారని, స్త్రీ శక్తి మరింతగా వినియోగంలోనికి వచ్చిందన్నారు. కుటుంబాల్లో అనుబంధాలు కూడా పెరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, బంధువుల ఇళ్లకు పెద్ద ఎత్తున రాకపోకలు పెరిగాయని, దైవదర్శనాలకు ప్రజలు అధిక సంఖ్యలో వెలుతున్నారని చెప్పారు. పథకం అమలులో ఆర్టిసి సిబ్బంది పనితీరు బాగుందని, అదే క్రమంలో సిబ్బంది ప్రయాణికులతో మర్యాదగా మెలగాలని, చిన్నచిన్న లోపాలు తారసపడినప్పుడు సరిదిద్దుకుంటూ ప్రభుత్వ ప్రతిష్టను మరింతగా పెంచాలన్నారు. అనంతరం ఆర్టిసి కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్టిసి డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, కొత్తగూడెం డిఎం రవీంధర్ గౌడ్, భద్రాచలం డిఎం తిరుపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 05**

కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇతర ఆస్పత్రులకు, ల్యాబులకు పంపిస్తూ ఆస్పత్రిని రిఫరల్ ఆస్పత్రిగా మార్చివేశారని రోగులు, రోగుల బంధువుల నుంచి పలు ఫిర్యాదులు అందటంతో స్పందించిన ఎమ్మెల్యే ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకు గాను 12 మంది వైద్యులు మాత్రమే విధులకు హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిష్టరు నిర్వహణలో లోపాలను గుర్తించి సూపరింటెండెంటును మందలిం చారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ అస్తవస్థానంగా మారిందని, వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోం దన్నారు. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని దీన్ని సహించేదిలేదన్నారు. వైద్య సేవల్లో జరుగు తున్న లోపాల కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులసంఖ్య ఘననీయంగా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టించే చర్యలను సహించబోనని, సిబ్బంది పనితీరుపై విచారణకు ఆదేశిస్తానని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల బలోపేతం, కొత్తగూడెం జిల్లా ఆస్పత్రి, పాల్వంచ ఆస్పత్రి, రామవరం మాతాశిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలపై ప్రేత్యేక ధ్రుష్టి సారించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువచేసేవిధంగా నిరంతరం కృషి చేస్తానని, ఇకముందు తరచూ ఆస్పత్రులను పర్యవేక్షిస్తానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, టిజిఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల రమేష్, పల్నాటి ప్రశాంత్, కె జోసెఫ్ తదితరులు వున్నారు.

# రాజారం రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవ వేడుకలు

### రైతులంతా సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి


### మండల వ్యవసాయ అధికారిని సిందూజ

**ఎండపల్లి/ ధర్మపురి, డిసెంబర్ 05 ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

రైతులంతా తమ పొలాల్లో పచ్చి రొట్ట ఎరువులను ,సేంద్రియ ఎరువులను ,పశువుల పేడ ఎరువును , కోళ్ల ఎరువులను ప్రతి సంవత్సరం వేసుకోవాలని, పంటలకు అవసరమైన మోతాదులో మాత్రమే రసాయనిక (నత్రజని, భాస్వరం, పొటాష్)ఎరువులను వినియోగిం చాలని ధర్మపురి మండల వ్యవసాయ అధికారిణి సింధూ జ సూచించారు. గురువారం ధర్మపురి మండలంలోని రాజారం గ్రామ రైతు వేదికలో ప్రపంచ మృతిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడక మోతాదు తగ్గించి, సేంద్రి య ఎరువులను వాడాలన్నారు. పంట మార్పిడి పద్ధతులను అవలంబించి నేల ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, వేసవి దుక్కిలు చేసినప్పుడు వాలుకు అడ్డంగా దున్నుతు నేల కోతను అరికట్టి,నేలపై పొర సారవం తమైన మట్టిని కొట్టుకుపోకుండా కాపాడుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఒక పంట ఆహార ధాన్యాలు రెండవ పంట పప్పు దినుసుల పంటలను వేసుకొని పంటల సరళని మార్చుకోవాలి,రైజోభియం కల్చర్, సుడోమోనస్, పాస్ఫో బాక్టీరియా, ట్రైకోడర్మ విరిడి వంటి జీవ ఎరువులను రైతులు తమ విధిగా మాగీన పశువుల ఎరువుతో కలిపి ప్రతి సంవత్సరం పంట పొలంలో వేసుకోవాలని సూచించారు. కార్యక్రమానంతరం మండలంలోని రాయపట్నం గ్రామానికి చెందిన ఒక రైతు క్షేత్రస్థాయిలో భూసార పరీక్ష కోసం మట్టి నమూనా ఎలా తీయాలో వ్యవసాయ విస్తరణ అధికారి అయ్యోరి అజయ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కె. నవ్య, రాజారం క్లస్టర్ లోని ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సెమీకండక్టర్ ఇండస్ట్రీలో ఆధిపత్య పోరు



అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైంది. అయితే ఈసారిది టెక్నాలజీ వార్‌ను సంతరించుకున్నది. చిప్ తయారీపై తీవ్ర ప్రభావం చూపేలా ఇరు దేశాలు పరస్పర ఆంక్షల్ని, నిషేధాల్ని తెచ్చిపెట్టుకున్నాయి మరి. ఈ మేరకు సోమవారం బైడెన్ సర్కారు నిర్ణయాలుంటే.. వాటికి ప్రతిగా మంగళవారం జిన్‌పింగ్ ప్రభుత్వం నిర్ణయాలు వచ్చాయి. నిజానికి గ్లోబల్ సెమీకండక్టర్ ఇండస్ట్రీలో అమెరికా, చైనాలు ఆధిపత్యం కోసం గత కొంతకాలం నుంచి కొట్టుకుంటున్నాయి. దాన్ని తీవ్రతరం చేస్తూ అమెరికా కొన్ని కొత్త నిబంధనల్ని తీసుకొచ్చింది. ఇవి 140 చైనా సంస్థల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇందులో ప్రధాన సెమీకండక్టర్ తయారీ సంస్థలైన పయోటెక్, సైక్యారియర్, నౌరా టెక్నాలజీ గ్రూప్‌లున్నాయి. కాగా, అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్ (చిప్) తయారీ టెక్నాలజీ చైనాకు అందకూడదనే లక్ష్యంగా ఆయా ఎగుమతులపై అమెరికా ఆంక్షల్ని విధించినట్టు తెలుస్తున్నది. కటింగ్-ఎడ్జ్ అడ్వాన్స్‌మెంట్స్ సాంకేతికతలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో దానికి బ్రేకులు వేసేందుకే ఆ టెక్నాలజీలో బలంగా ఉన్న అగ్రరాజ్యం ఈ చర్యలకు దిగిందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

అమెరికా తీరుకు చైనా గట్టిగానే స్పందించింది. సెమీకండక్టర్ల తయారీలో కీలక పాత్ర పోషించే విడిభాగాల ఎగుమతులకు బ్రేక్ వేసింది. అమెరికాకు గాలియం, జర్మేనియం, ఆంటిమొని తదితర ప్రధాన హై టెక్నాలజీ సరకు రవాణాకు కళ్లెం వేసింది. జాతీయ భద్రతపై ఆందోళనల దృష్ట్యా మిలిటరీ కోసమైనా, పౌర అవసరాల కోసమైనా జరిగే వీటి ఎగుమతుల్ని నిషేధిస్తున్నట్టు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇంతకుముందు వీటి ఎగుమతులపై ఆంక్షలుండగా, ఇప్పుడు పూర్తిగా నిషేధాన్ని తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా గాలియం, జర్మేనియం లభ్యత చాలాచాలా తక్కువగా ఉన్నది. దొరికే ఆ కొద్ది నిల్వలు సైతం చైనాలోనే ఎక్కువగా ఉన్నాయి. కాగా, సెల్‌ఫోన్లు, కార్లు, సోలార్ ప్యానెల్స్, మిలిటరీ టెక్నాలజీల్లో వాడే కంప్యూటర్ చిప్స్ తయారీకి ఈ ముడి పదార్థాలన్నీ కూడా చాలాచాలా కీలకం. ఇంకా చెప్పాలంటే మిలిటరీ అప్లికేషన్ల దగ్గర్నుంచి కృత్రిమ మేధస్సు వరకు ఈ సెమీకండక్టర్లే ప్రధానం. దీంతో అమెరికా-చైనా వాణిజ్య సంబంధాలు ఒక్కసారిగా చెడినెట్టైంది. అంతకుముందు అమెరికా.. కొత్త తరం సాంకేతికతతోకూడిన చిప్‌ల తయారీలో వినియోగించే పరికరాలు, అత్యున్నత శ్రేణి మెమరీ చిప్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతుల్ని కఠినతరం చేసింది. గతంలోనూ వీటిపై నిషేధం విధించినా ఆ తర్వాత సడలించింది. మానవ సాయంతో నిమిత్తం లేకుండా స్వయంప్రతిపత్తితో పనిచేయగలిగిన ఆయుధాల తయారీలో ఈ చిప్‌లే కీలకం. వాటి విడిభాగాలు ప్రస్తుతం అమెరికా నుంచే చైనాకు పెద్ద ఎత్తున వెళ్తున్నాయి.

అమెరికా నూతన అధ్యక్షుడిగా మరోసారి డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది జనవరిలో గద్దెనెక్కబోతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలవుతుందన్న అంచనాలు నెలకొన్నాయి. కానీ ఇప్పుడే ఆ వాతావరణం ఏర్పడటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నిజానికి ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కంటే ఆ స్థానంలో ముందున్నది ట్రంపే. అప్పుడు ట్రంప్ దూకుడు.. చైనాతో పరస్పర సుంకాలకు దారితీసింది. కానీ బైడెన్ రాకతో పరిస్థితులు కొంత శాంతించాయి. అయినప్పటికీ గత మూడేండ్లలో అమెరికా-చైనా మధ్య ఈ రకమైన పోరు వస్తూపోతూనే ఉన్నది. ఇప్పుడది తీవ్రరూపం దాల్చగా.. ట్రంప్ రాకతో ఇంకెంత తీవ్రతను సంతరించుకుంటుందోనన్న ఆందోళనలు అంతటా వ్యాపిస్తున్నాయిప్పుడు. ఇక ట్రంప్ హయాంలో చైనా నుంచి అమెరికాకు పెద్ద ఎత్తున జరిగే ఎగుమతుల కట్టడే లక్ష్యంగా సుంకాల పెంపు జరిగింది. కానీ ఇప్పుడు చిప్ తయారీలో ఆధిపత్యం కేంద్రంగా నిర్ణయాలుంటున్నాయి. మొత్తానికి వచ్చే ఏడాది నుంచి సెమీకండక్టర్ ఇండస్ట్రీల్లో అలజడులు ఖాయమనే చెప్పవచ్చు.

అమెరికా-చైనా మధ్య చోటుచేసుకున్న ఈ ట్రేడ్ అండ్ టెక్ వార్.. భారత్‌కు లాభమేనా? అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఇందుకు ట్రంప్ హయాంలో వచ్చిన అవకాశాల్నే గుర్తుచేస్తున్నారు. నాడు చైనాతో అమెరికా వాణిజ్యం పడిపోగా.. భారత్‌సహా మరికొన్ని దేశాలకు పెరిగింది. అమెరికాకు భారత్, వియత్నాం, మెక్సికో నుంచి ఆయా ఉత్పత్తుల ఎగుమతి పుంజుకున్నది. ఇప్పుడు కూడా అమెరికా సాయంతో సెమీకండక్టర్ ఇండస్ట్రీలో భారత్ నిలదొక్కుకోవచ్చన్న అంచనాలున్నాయి. నిజానికి అంతర్జాతీయంగా భారత్ ఎదుగుదలను చైనా అడ్డుకుంటున్నది. కానీ ఇదే సమయంలో భారత్‌పట్ల అమెరికా సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నది. పైగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, డొనాల్డ్ ట్రంప్‌కు నడుమ మంచి స్నేహభావం ఉండటం కూడా ఇక్కడ కలిసొస్తుందని అంటున్నారు. భారత్ వంటి పెద్ద మార్కెట్‌ను వదులుకోవడం అమెరికాకు నష్టమేనని, కాబట్టి సాంకేతికంగా అగ్రరాజ్యం నుంచి సహకారం ఉంటుందనే ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే అమెరికా తాజా నిర్ణయం జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ తదితర దేశాలనూ కొంత ఇబ్బంది పెడుతున్నది. దీంతో ఆసియా మార్కెట్‌లో అమెరికా-చైనా ట్రేడ్ వార్ గట్టిగానే ప్రకంపనల్ని సృష్టించేలా ఉన్నది

## హ్యుందాయ్ కార్లు ప్రియం

న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా కూడా తన వాహన ధరలు పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకు లోనుకావడం, లాజిస్టిక్స్ ఖర్చులు అధికం కావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని కంపెనీ డైరెక్టర్, సీవోవో తరుణ్ గార్గ్ వెల్లడించారు. కొత్త మాడల్‌తోపాటు పాత మాడళ్లకు కూడా ఈ ధరల పెంపు వర్తించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.5.92 లక్షల విలువైన గ్రాండ్‌ఐ10 నియోస్ నుంచి రూ.46.05 లక్షల విలువైన ఎలక్ట్రిక్ వాహనం అయోనిక్ 5 మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.






## BC వెల్ఫేర్ విద్యార్థులతో KLR

### ఉన్నత ఉద్యోగాలుగా -పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్ష

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

రంగారెడ్డి జిల్లా తుఫ్రాన్ లో బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినులకు KLR ట్రస్టు ద్వారా లీడ్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా KLR మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉన్నత స్థాయికి వచ్చేలా LEADIndia కృషి చేస్తోందని తెలిపారు. భట్టిపట్టే చదువులు కాకుండా ఇష్టంగా... విశ్లేషాత్మకంగా చదివి జ్ఞానాన్ని పెంపొందించుకునేలా స్కిల్స్ ను డెవలప్ చేస్తామని లక్ష్మారెడ్డి అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి కంటే భవిష్యత్ పెట్టుబడి.. మంచి విద్యా, జ్ఞానం, మానవతా విలువలేనని విద్యార్థులతో కిచ్చెన్న చెప్పారు. గొప్ప ఆలోచనలు ఉన్నవారే ఉన్నతమైన వ్యక్తులుగా ఎదుగుతారని కిచ్చెన్నగారు లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతరం అభ్యసించే వారు అందరి కంటే ముందు ఉంటారని... పేదరికాన్ని, అవివేకాన్ని జయిస్తారని KLR అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులల్లో ఉచితంగా సొంత నిధులతో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు LEADIndia - KLR Trust నిర్వాహకులు తెలిపారు.

## కుమ్మరిపల్లి హత్య నిందితులఅరెస్టు

### హత్యా నిందితులను రిమాండ్ పంపించాం : జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్

**ఎండపల్లి/ వెల్గటూర్, డిసెంబర్ 05, ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కుమ్మరి పల్లె గ్రామంలో ఈనెల 2న జరిగిన హత్య నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరిపల్లి గ్రామంలోని బొమ్మెల సుమన్ అలియాస్ విజయ్, బొమ్మెల డిల్లేష్ అన్నదమ్ములకు గ్రామ శివారులో వారసత్వంగా వచ్చిన




36 గుంటల భూమి ఉండగా, దానిని ఓ వ్యక్తికి 11 లక్షలకు విక్రయించారు. భయానగా భూమి కొనుగోలు చేసిన వ్యక్తి 2,60,000/- చెల్లించగా, సదరు డబ్బులను తమ్ముడు బొమ్మెల డిల్లేష్ తనకు అప్పులు ఉన్నాయని ఒక్కడే తన సొంత కి వాడుకున్నాడు. దీంతో బొమ్మెల సుమన్ అట్టి డబ్బుల లో నాకు కూడా వాటా ఉంటుంది కదా అని, నాకు తిరిగి ఇవ్వాలని తమ్ముడు డిల్లేష్ తో గొడవ పడేవాడు . దీంతో ఆవేశానికి గురైన బొమ్మెల డిల్లేష్ తన అన్న బొమ్మెల సుమన్ ను హతమారిస్తే, డబ్బులన్నీ వారసత్వంగా నా ఒక్కనికే చెందుతాయని భావించి, తన స్నేహితుడైన అదే గ్రామానికి చెందిన పోతనాక( వంజరి ) సురేందర్ తో కలిసి ఈనెల 2న రాత్రి 11 గంటల ప్రాంతంలో తన అన్న బొమ్మెల సుమన్ అలియాస్ విజయ్ ని కత్తితో పొడిచి చంపి పరారయ్యారు. మృతుని భార్య బొమ్మెల లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన వివరాలను డీఎస్పీ రఘు చందర్ వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సి ఐ. రాంనర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్ఐ ఆర్. ఉమాసాగర్, బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 15 లక్షల కోట్లు పెరిగిన సంపద

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లు పడుతూ.. లేస్తూ.. పయనించినా, ఆఖర్లో మాత్రం లాభాల్లోనే ముగుస్తున్నాయి. ఇలా వరుసగా 5 రోజుల్లో మదుపరుల సంపద సైతం లక్షల కోట్ల రూపాయల్లో పెరగడం విశేషం. గురువారం ఒక్కరోజే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 809.53 పాయింట్లు లేదా 1 శాతం పుంజుకొని 81,765.86 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,361.41 పాయింట్లు ఎగబాకడం గమనార్హం. అయితే ఈ దశలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీ దిగిరాక తప్పలేదు. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 240.95 పాయింట్లు లేదా 0.98 శాతం ఎగిసి 24,708.40 దగ్గర నిలిచింది.

**అమెరికా జోష్**

భారతీయ ఈక్విటీలు ఇంతలా బలపడటానికి అమెరికా మార్కెట్ల ర్యాలీ బాగా కలిసొచ్చింది. అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయ వృద్ధిని కనబరుస్తుండటం, ద్రవ్యోల్బణం దిగొస్తుండటంతో తొలిసారి డోజోన్స్ 45వేల మార్కును దాటింది. అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచీ అమెరికా వృద్ధి సూచీలు పరుగులు పెడుతున్నాయి మరి. అక్కడి ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ చీఫ్ పావెల్ కూడా దేశ ఆర్థిక ముఖచిత్రం బాగుపడిందని కొనియాడటం.. మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపర్చింది. ఇక దేశీయంగా చూస్తే.. ఐటీ కంపెనీల షేర్లు ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు భారీ లాభాలను అందుకున్నాయి. ఐటీ రంగ సూచీ గరిష్ఠంగా 1.96 శాతం పెరిగింది.

**ఎఫ్ఐఐ కొనుగోళ్లు**

గతకొంత కాలంగా దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ దిశగా అడుగులు వేస్తున్న విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ).. మళ్లీ కొనుగోళ్ల వైపు వచ్చారు. బుధవారం రూ. 1,797.60 కోట్ల విలువైన షేర్లను కొన్నట్టు స్టాక్ ఎక్స్చేంజీ వర్గాలు తెలిపాయి. దీంతో గురువారం సైతం ఇదే జోష్ ఉందన్న అంచనాలు వస్తున్నాయి. ఇక సెన్సెక్స్‌లో టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లూ పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.27 శాతం, స్మాల్‌క్యాప్ 0.16 శాతం అందిపుచ్చుకున్నాయి. ఇక శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు ఉండనున్నాయి. దీంతో మార్కెట్ ట్రేడింగ్‌పై ఈ ప్రభావం ఎక్కువేనని చెప్పవచ్చు. గత ఏడాది ఏప్రిల్ నుంచి కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగానే ఉంచుతున్న విషయం తెలిసిందే.

**రూ.458 లక్షల కోట్లకు..**

వరుసగా ఐదోరోజూ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగియడంతో ఆయా సంస్థల మార్కెట్ విలువ కూడా అదే స్థాయిలో పెరుగుతూపోతున్నది. గడిచిన 5 రోజుల్లో బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.15,18,926.69 కోట్లు ఎగిసి రూ.4,58,17,010.11 కోట్లకు (5.41 ట్రిలియన్ డాలర్లు) చేరింది. ఈ ఐదు రోజుల్లో సెన్సెక్స్ 2,722.12 పాయింట్లు లేదా 3.44 శాతం పుంజుకున్నది. 'అంతర్జాతీయ మార్కెట్లలో డోజోన్స్, ఎస్అండ్‌పీ 500, నాస్‌డాక్ లాభాల్లో కదలాడుతుండటం.. భారతీయ మార్కెట్లకు లాభిస్తున్నది' అని మెహెతా ఈక్విటీస్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ తాప్సీ అన్నారు. ఇక గురువారం జపాన్, చైనా సూచీలు లాభాల్లో, దక్షిణ కొరియా, హాంకాంగ్ సూచీలు నష్టాల్లో ముగిశాయి.

भारतीय प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

## వాటి జోలికి వెళ్లొద్దు: సెబీ

న్యూఢిల్లీ : అనామక ఆన్‌లైన్ వేదికల ద్వారా లభించే అన్‌లిస్టెడ్ డెట్ సెక్యూరిటీస్‌తో జాగ్రత్తగా ఉండాలని, వాటికి జోలికి వెళ్లరాదని గురువారం ఇన్వెస్టర్లను మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ హెచ్చరించింది. ఈ అన్‌రిజిస్టర్డ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌పై ఎటువంటి నియంత్రణా ఉండదని, మదుపరుల రక్షణ వ్యవస్థ కూడా లేదని ఓ ప్రకటనలో సెబీ పేర్కొన్నది. కంపెనీల చట్టం 2013ను ఉల్లంఘిస్తూ 200లకుపైగా ఇన్వెస్టర్లకు అన్‌లిస్టెడ్ సెక్యూరిటీస్‌ను అక్రమ సంస్థలు ఆఫర్ చేస్తున్నాయని సెబీ గుర్తించింది. ఈ క్రమంలోనే పైవిధంగా మదుపరులను అప్రమత్తం చేసింది. వీటిలో పెట్టుబడులు పెడితే చాలా ప్రమాదమని గుర్తుచేసింది. కాగా, లిస్టెడ్ డెట్ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఆథరైజ్డ్ స్టాక్‌బ్రోకర్లు నిర్వహించే రిజిస్టర్డ్ ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్స్‌ల్లోకి మాత్రమే వెళ్లాలని ఈ సందర్భంగా సెబీ సూచించింది. ఇదిలావుంటే గత 30 రోజుల్లో ఎలాంటి లావాదేవీలు జరుపని క్లయింట్స్ ఖాతాల్లోని ఫండ్స్ సెటిల్మెంట్‌కు సెబీ నడుం బిగించింది. 3 పనిదినాల్లో సమస్యను పరిష్కరించేలా స్టాక్ బ్రోకర్లకు సెబీ సూచిస్తున్నది. అలాగే ఈక్విటీ మార్కెట్లలో క్లోజ్ యాక్షన్ సెషన్‌ను సెబీ పరిచయం చేయాలని చూస్తున్నది. దేశంలోని ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో స్టాక్స్ క్లోజింగ్ ధర నిర్ధారణకే దీన్ని ప్రతిపాదిస్తున్నది. ఇక ఎక్స్చేంజీల రిపాజిటరీ ప్లాట్‌ఫామ్‌పై ఐపీవో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సిందిగా మర్చంట్ బ్యాంకర్లను సెబీ ఆదేశించింది. మరోవైపు ఫిజికల్ సెటిల్మెంట్ తప్పనిసరిగా ఉన్న డెరివేటివ్స్ మార్కెట్‌లో సెటిల్మెంట్ రిస్కులను పరిష్కరించేందుకు ఫ్యూచర్స్‌లోకి ఐటీఎం ఆప్షన్స్ డివాల్వింగ్‌పై ఓ కన్సల్టేషన్ పేపర్‌ను సెబీ ఇచ్చింది.

## లక్ష డాలర్లకు బిట్‌కాయిన్

న్యూయార్క్: అదృశ్య కరెన్సీ బిట్‌కాయిన్ జెట్‌స్పీడ్ వేగంతో దూసుకుపోతున్నది. రోజుకొక రికార్డు స్థాయికి చేరుకుంటున్న ఈ బిట్‌కాయిన్ తాజాగా లక్ష డాలర్లకు చేరుకున్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంఫ్ గెలిచినప్పటీ నుంచి ఈ కరెన్సీ భారీగా పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో గురువారం బిట్‌కాయిన్ విలువ 103,400 డాలర్లకు ఎగబాకింది. ఈ ఏడాది ఈ అదృశ్య కరెన్సీని కొనుగోలు చేసిన వారు కోటీశ్వరులైనారని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# రెండో టెస్టు.. ఆసీస్ జట్టులోకి బోలాండ్



న్యూఢిల్లీ: భారత్‌తో అడిలైడ్‌లో శుక్రవారం నుంచి జరగనున్న రెండో టెస్టుకు ఆస్ట్రేలియా తుది జట్టును ప్రకటించింది. స్పీడ్ బౌలర్ స్కాట్ బోలాండ్ కు స్థానం కల్పించారు. 18 నెలల బ్రేక్ తర్వాత అతను మళ్లీ జాతీయ జట్టుకు ఆడనున్నట్లు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. అడిలైడ్‌లో డే అండ్ నైట్ టెస్టు కావడంతో.. బోలాండ్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. తొలి టెస్టులో గాయపడ్డ జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో అతన్ని తీసుకున్నారు. ఆల్‌రౌండర్ మార్ష్‌కు వెన్ను నొప్పి ఉన్నా.. అతన్ని రెండో టెస్టుకు కొనసాగిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం మనూకా ఓవల్‌లో ప్రైమ్‌మినిస్టర్ లెవన్‌తో జరిగిన మ్యాచ్‌లో బోలాండ్ మెరుగ్గా బౌలింగ్ చేశాడు. వికెట్ తీసుకోకున్నా.. బ్యాటర్‌ను కట్టడి చేయగలిగాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా రెండు జట్ల మధ్య అయిదు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 295 రన్స్ తేడాతో ఇండియా నెగ్గింది.

## టీ20ల్లో బరోడా వరల్డ్ రికార్డు..

### అత్యధిక సిక్సర్లు నమోదు



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లో బరోడా జట్టు ప్రపంచ రికార్డు నమోదు చేసింది. టీ20ల్లో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా నిలిచింది. సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన బరోడా జట్టు 5 వికెట్ల నష్టానికి 349 రన్స్ చేసింది. ఇండోర్‌లో జరుగుతున్న మ్యా చ్‌లో బరోడా బ్యాటర్ భాను పానియా 51 బంతుల్లో 134 రన్స్ చేశాడు. ఆ రైట్‌హ్యాండ్ బ్యాటర్ 15 సిక్సర్లు, 5 బౌండరీలు బాదాడు. 260 స్ట్రయిక్ రేట్‌తో అతను స్కోరింగ్ చేశాడు. శివాలిక్ శర్మ 17 బంతుల్లో 55, విష్ణు సోలాంకి 16 బంతుల్లో 50, అభిమన్యు సింగ్ 17 బంతుల్లో 53 రన్స్ చేశారు. టీ20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును బరోడా సొంతం చేసుకున్నది. ఈ మ్యాచ్‌లో 37 సిక్సర్లు బాదింది బరోడా. గతంలో గాంబియాతో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు 27 సిక్సర్లు కొట్టింది.

# గులాబీ పోరు.. నేటి నుంచి భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు



బీజీటీ టోర్నీలో రెండో టెస్టుకు అడిలైడ్‌లో తెరలేవనుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలయ్యే ఈ గులాబీ పోరు అభిమానులకు సరికొత్త అనుభూతి కల్గించనుంది. చాలా రోజుల తర్వాత డే అండ్ నైట్ టెస్టు ఆడబోతున్న టీమ్ఇండియా అందుకు తగ్గట్లు ప్రాక్టీస్‌లో చెమటోడ్చింది. రెండో టెస్టుకు ముందు పీఎం లెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్ ఆకట్టుకుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 1-0 ఆధిక్యంలో ఉన్న భారత్..అడిలైడ్‌లోనూ తమ ప్రతాపం చూపించేందుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. పెర్త్‌కు భిన్నంగా స్పిన్‌కు అనుకూలించే అవకాశమున్న అడిలైడ్ పిచ్ ఎవరికి సహకరిస్తుందో చూడాలి. రోహిత్‌శర్మ రాకతో టీమ్ఇండియా తుది జట్టులో మార్పులు, చేర్పులు చోటు చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పెర్త్ టెస్టు విజయమిచ్చిన ఆత్మవిశ్వాసంతో ఉన్న టీమ్ఇండియా. .అడిలైడ్‌లో అదే కాంబినేషన్ కొనసాగించేందుకు మొగ్గుచూపుతున్నది. పెర్త్‌లో ఆసీస్ బౌలింగ్ దాడిని తిప్పికొడుతూ యశస్వి జైస్వాల్, రాహుల్ భారత రికార్డు విజయంలో కీలకమయ్యారు. ఇప్పుడు అదే రీతిలో ఆడిలైడ్‌లోనూ రాణిస్తే మనకు తిరుగుండకపోవచ్చు. ఈ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మ..గురువారం మీడియా భేటీలో దీనిపై స్పష్టతనిచ్చాడు. 'జట్టు విజయం కోసం టీమ్ మేనేజ్‌మెంట్ సూచలనకు అనుగుణంగా జైస్వాల్, రాహుల్ ఓపెనర్లుగా బరిలోకి దిగుతారు. నేను మిడిలార్డర్‌లో ఏదో ఒక స్థానంలో బ్యాటింగ్ వస్తాను. ప్రస్తుత ఫామ్ దృష్ట్యా ఈ కాంబినేషన్‌ను కొనసాగిస్తున్నాం. జట్టు గెలుపు అవసరాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. భవిష్యత్‌లో మార్పులు చోటు చేసుకునే చాన్స్ ఉంది' అని అన్నాడు. ఇదిలా ఉంటే దేవదత్ పడిక్కల్, ధృవ్ జురెల్‌కు బదులుగా రోహిత్, శుభ్‌మన్ గిల్ రాక ఖరారైంది. ఇక స్పెషలిస్టు స్పిన్నర్‌గా ఆల్‌రౌండర్ సుందర్‌ను కొనసాగిస్తారా లేక అశ్విన్ వైపు మొగ్గుచూపుతారో చూడాలి. పేసర్ల విషయంలో ఎలాంటి మార్పు చోటు చేసుకునే అవకాశాలు కనిపించడం లేదు. బుమ్రా, సిరాజ్, రానాకు తోడు ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌ను తుది జట్టులో చోటు నిలుపుకునే చాన్స్ ఉంది. అంతకుమించి మార్పులేమి ఉండకపోవచ్చు. సిరీస్‌లో ఎలాగైనా పుంజుకోవాలని చూస్తున్న ఆస్ట్రేలియా అందుకు తగ్గట్లు తమకు బాగా అచ్చొచ్చిన అడిలైడ్‌లో భారత్‌పై ఆధిపత్యం కోసం చూస్తున్నది. గతంలో ఇక్కడే టీమ్ఇండియాను 36 పరుగులకు పరిమితం చేసిన ఆసీస్..మళ్లీ ఇప్పుడు అదే పునరావృతం చేయాలని చూస్తున్నది. సొంతగడ్డపై ఆడిన 12 డే అండ్ నైట్ టెస్టుల్లో కంగారూలు ఒకే ఒక ఓటమి ఎదుర్కొవడం వారి ఆధిపత్యాన్ని చాటుతున్నది. గాయపడ్డ హాజిల్‌వుడ్ స్థానలో స్కాట్ బోలాండ్ రాక ఖరారు కాగా, మిచెల్ మార్ష్ బౌలింగ్‌పై సందిగ్ధత నెలకొన్నది. లబుషేన్, స్మిత్ పేలవ ఫామ్ జట్టును కలవరపెడుతున్నది. ఓపెనర్ మెక్‌స్వీని నిలదొక్కుకోవడంపై ఆసీస్ శుభారంభం ఆధారపడి ఉంది.

## మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తా..



రోహిత్ శర్మతన బ్యాటింగ్ పొజిషన్‌ను మార్చేశాడు. అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరిగే రెండో టెస్టులో.. కేఎల్ రాహుల్ ఓపెనింగ్‌లో ఆడనున్నట్లు తెలిపాడు. పెర్త్ టెస్టులో ఓపెనింగ్‌లో ఆడిన రాహుల్.. 26, 77 రన్స్ స్కోర్ చేశాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ టెస్టులో ఇండియా 295 రన్స్ తేడాతో నెగ్గిన విషయం తెలిసిందే. పెర్త్ టెస్టుకు రోహిత్ శర్మ గైర్హాజరు కావడంతో.. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్ ఓపెన్ చేశాడు. ఇవాళ మీడియాతో మాట్లాడిన కెప్టెన్ రోహిత్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ఓపెన్ చేస్తాడని, మిడిల్ ఆర్డర్‌లో తాను ఆడనున్నట్లు చెప్పాడు. ఆ పొజిషన్‌లో ఆడడం తనకు ఈజీ కాదు అని, కానీ జట్టు మంచి కోసం తన పొజిషన్‌ను త్యాగం చేయాల్సి వస్తుందని రోహిత్ తెలిపాడు. కుమారుడు పుట్టడంతో.. రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరం అయ్యాడు. ఆ బ్రేక్ నుంచి వచ్చిన అతను రేపటి నుంచి జరిగే టెస్టులో ఆడనున్నాడు.


## భారత్ 100 ఆలౌట్

భారత మహిళల క్రికెట్ జట్టు కుప్ప కూలింది. గురువారం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో ఘోర ఓటమి చవిచూసింది. బ్యాటర్లు దారుణంగా విఫలమైన వేళ టీమ్ఇండియా 34.2 ఓవర్లలో 100 పరుగులకు ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (23), హర్లిన్ డియోల్ (19) అంతోఇంతో ఫర్వాలేదనిపించారు. మేగన్ స్కట్ (5/19) ధాటికి భారత్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. 9 పరుగులకే ఓపెనర్ మంధాన (8) వికెట్ కోల్పోయిన టీమ్ఇండియా ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్ 16.2 ఓవర్లలో 102/5 స్కోరు చేసింది. జార్జియా వాల్ (46 నాటౌట్), లిచ్‌ఫీల్డ్ (35) జట్టుకు మెరుగైన శుభారంభాన్ని అందించారు. ఐదు వికెట్లతో భారత పతనాన్ని శాసించిన స్కట్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

## థియేటర్లలోకి పుష్ప 2.. స్వీట్ మెమోరీస్ షేర్ చేసిన రష్మిక.. ఫొటోస్ ఇదిగో









## ఎస్ఎస్ఎమ్‌బీ 29 నుంచి మరో అప్‌డేట్

ప్రజెంట్ గ్లోబల్ రేంజ్‌లో భారీ హైప్ ఉన్న సౌత్ మూవీ ఎస్ఎస్ఎంబీ 29. ఇంకా సెట్స్ మీదకు కూడా వెల్లని ఈ సినిమా గురించి అంతర్జాతీయ స్థాయిలో డిస్కషన్ జరుగుతోంది. అంతేకాదు త్వరలో షూటింగ్ స్టార్ట్ అవుతుందన్న టాక్ రావటంతో ఓపెనింగ్ కార్యక్రమానికి గెస్ట్‌లుగా రాబోయే అతిథుల లిస్ట్ కూడా సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. రాజమౌళి దర్శకత్వంలో ఓ గ్లోబల్ మూవీ ప్లాన్ చేసిన సూపర్ స్టార్ మహేష్ బాబు, ఆ సినిమా కోసం మేకోవర్ అయ్యే పనిలో ఉన్నారు. ట్రిపులార్ ప్రమోషన్ తరువాత షార్ట్ బ్రేక్ తీసుకున్న రాజమౌళి కూడా చాలా రోజులుగా మహేష్ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనుల్లోనే బిజీగా ఉన్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఓ గ్లోబల్ మూవీ ప్లాన్ చేసిన సూపర్ స్టార్ మహేష్ బాబు, ఆ సినిమా కోసం మేకోవర్ అయ్యే పనిలో ఉన్నారు. ట్రిపులార్ ప్రమోషన్ తరువాత షార్ట్ బ్రేక్ తీసుకున్న రాజమౌళి కూడా చాలా రోజులుగా మహేష్ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనుల్లోనే బిజీగా ఉన్నారు. ప్రస్తుతానికి ఎస్ఎస్ఎంబీ 29గా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సంబంధించి, స్క్రిప్ట్ వర్క్ పూర్తయ్యింది. ప్రీ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. ప్రజెంట్ లొకేషన్స్ ఫైనల్ చేసే పనిలో ఉన్నారు రాజమౌళి. హైదరాబాద్‌లో భారీ సెట్స్ సిద్ధం చేస్తున్నారు. మేజర్ పార్ట్ షూటింగ్ ఆ సెట్స్‌లోనే జరగనుంది. వన్స్ ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తయితే సినిమాను గ్రాండ్‌గా లాంచ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఆల్రెడీ రాజమౌళి పేరు గ్లోబల్ రేంజ్‌లో ట్రెండ్ అవుతుంది కాబట్టి, మహేష్ మూవీ లాంచ్‌ను కూడా అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్నారట. అందుకే ఈ మూవీ ఓపెనింగ్ ఈవెంట్‌లో ఇంటర్నేషనల్ గెస్ట్స్ సందడి చేయబోతున్నారన్న న్యూస్ ఇప్పుడు ఫిలిం సర్కిల్స్‌లో ట్రెండ్ అవుతోంది.





## ఆయ్..! ఈ అమ్మడి అందానికి ఎవరైనా పడిపోవాల్సిందే..

చేసింది రెండు సినిమాలు.. ఆ రెండు మంచి విజయాలను అందుకున్నాయి. దాంతో ఈ చిన్నది లక్కీ హీరోయిన్ గా మారింది. నయన సారిక అందానికి ఎలాంటి కుర్రాడైన పడిపోవాల్సిందే.. టాలీవుడ్ లో కొత్త ముద్దుగుమ్మల హవా కనిపిస్తుంది. యంగ్ హీరోలు కొత్త హీరోయిన్స్ తో సినిమాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా ఓ చిన్నది చేసిన రెండు సినిమాలతో హిట్స్ అందుకుంది. ఆమె నయన సారిక. టాలీవుడ్ లో కొత్త ముద్దుగుమ్మల హవా కనిపిస్తుంది. యంగ్ హీరోలు కొత్త హీరోయిన్స్ తో సినిమాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020